# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**11-06 -2026 నుండి 17-06-2026**

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 32 నుండి 36 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 24 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయల**

**నర్సరీ నిర్వహణ**

- నేల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు **ట్రైకోడెర్మా ఆస్పెరెల్లమ్ @ 2–3 కిలోలు/ఎకరం** ను వేపపిండి మరియు పశువుల ఎరువుతో కలిపి ఉపయోగించాలి.
- సరైన నీటి పారుదల సౌకర్యంతో ఎత్తైన నర్సరీ మడులను తయారు చేసి, **90 కిలోల పశువుల ఎరువు (FYM)** మరియు సూపర్ ఫాస్ఫేట్‌ను కలపాలి.
- నర్సరీ మడులను **1% బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా./లీటరు నీరు** ద్రావణంతో తడిపి శుద్ధి చేయాలి.
- **షేడ్‌నెట్ లేదా పాలీహౌస్‌లో ప్రో-ట్రేల్లో నారు** పెంపకం చేపట్టడం మంచిది.
- క్రమం తప్పకుండా నీటిపారుదల నిర్వహించి, **19:19:19 ఎన్‌పీకే @ 2 గ్రా./లీటరు** మరియు సూక్ష్మపోషక మిశ్రమం **@ 3 గ్రా./లీటరు** చొప్పున పిచికారీ చేయాలి.
- విత్తనాలను విత్తే ముందు **క్యాప్టాన్/మ్యాంకోజెబ్ @ 3 గ్రా./కిలో విత్తనం**, అనంతరం **ట్రైకోడెర్మా @ 4 గ్రా./కిలో విత్తనం** తో శుద్ధి చేయాలి.
- రసం పీల్చే పురుగుల నివారణకు **40 చ.మీ. నర్సరీ ప్రాంతానికి కార్బోఫ్యూరాన్ 3G @ 100 గ్రాములు** వేయాలి. అలాగే పర్యవేక్షణ మరియు నియంత్రణ కోసం **ఎకరానికి 5–10** పసుపు మరియు నీలం రంగు **స్టిక్కీ ట్రాప్‌లను** ఏర్పాటు చేయాలి.
- కూరగాయలలో **నారు కుళ్ళు తెగులు** నివారణకు **మ్యాంకోజెబ్ @ 2.5 గ్రా./లీటరు లేదా మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ @ 2 గ్రా./లీటరు** నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ప్రధాన పొలం

- కూరగాయల సాగుకు అనుకూలంగా ఉండేలా లోతైన దుక్కి, గొర్రుతో దున్ని మెత్తటి నేలను సిద్ధం చేసి, సరైన నీటి పారుదల సౌకర్యం కల్పించాలి.
- నేల సారాన్ని మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా కుళ్లిన **ట్రైకోడెర్మాతో అభివృద్ధి పరిచిన పశువుల ఎరువు (FYM) తో పాటు జనుము, పిల్లి పెసర** వంటి పచ్చిరొట్ట ఎరువు పంటలను నేలలో కలియదున్నాలి.

- **మిరప**
    - ➢ **జూన్ నెలలో లోతైన దుక్కి, పశువుల ఎరువు, వేపపిండి మరియు జీవ నియంత్రణ కారకాల వినియోగం ద్వారా నేల సారవంతత పెరిగి, నేల ద్వారా వ్యాపించే వ్యాధులు తగ్గుతాయి.**
    - ➢ **ఎత్తైన మడులు లేదా రిడ్జ్‌ల ఏర్పాటు, సరైన నీటి పారుదల, డ్రిప్ మరియు మల్చింగ్ వలన మిరప పంట వర్షాకాలంలో బాగా స్థిరపడి అధిక దిగుబడిని ఇస్తుంది.**

**పండ్లు**

- **మామిడి**
    - ➢ **కత్తిరింపు మరియు అంతరకృషి పనులను చేపట్టడానికి ముందు, చెట్లకు 15 రోజుల విశ్రాంతి సమయాన్ని కల్పించాలి.**
    - ➢ **వర్షాకాలం ప్రారంభమైన తర్వాతే ఎరువుల వాడకం చేపట్టాలి.**
- **జామ - టీ దోమ మరియు కాంకర సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్@ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.**
- **నిమ్మ మరియు బత్తాయి**
    - ➢ **నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ బాగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.**
    - ➢ **అంబేబహార్ (జూలై-ఆగస్టు) పంట కోసం నిమ్మ మరియు బత్తాయిలో కాయపెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ @ 10 g/l మరియు సిట్రస్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి.**
    - ➢ **బత్తాయిలో మంగు నివారణకు, ఓమైట్ (2 ml/l) లేదాడైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.**
- **నేరేడు - జూన్ నెలలో పండ్లు ఊరే దశలో లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమం ఫార్ములా 4 కలిపి పిచికారీ చేయాలి. ఈ మిశ్రమం వాడటం వల్ల పండ్ల నాణ్యతా మరియు పరిమాణం గణనీయంగా మెరుగుపడుతుంది.**

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
    - అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగా పసుపు విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
    - పసుపులో ౩౦ మిక్రోన్స్ ఉండే నల్ల రంగు ప్లాస్టిక్ ముల్చింగ్ వాడడం ద్వారా కలుపుని నివారించడమే కాకుండా నీటి వినియోగ సామర్థ్యం కూడా పెరుగుతుంది
- **అల్లం**
    - అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగాఅల్లం విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
    - రెండు వరసల మధ్య ౩౦ సె.మీ మరియు మొక్కకు మొక్కకు మధ్య 20 సె.మీ ఉండే విదంగా విత్తనం నాటుకోవాలి. బెడ్ పద్దతిలో అల్లం సాగు చేసుకున్నట్లైతే దుంప కుళ్ళు నుండి నివారణ లభిస్తుంది.విత్తన దుంపలు నాటేటపుడు మొలకెత్తిన భాగాలు పైకి ఉండే విదంగా జాగ్రత్త పడాలి.
- **అలోవెరా:** ఒక హెక్టారుకు 10,000–12,000 పిలకలు (suckers) అవసరం. వీటిని చతురస్ర పద్ధతిలో లేదా త్రిభుజాకార పద్ధతిలో నాటాలి. అనంతరం అవసరాన్ని బట్టి క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వాలి.
- **అశ్వగంధ:** ఆకు మచ్చ (Leaf Blight), డై-బ్యాక్ (Die Back) వ్యాధులు కనిపిస్తే డైథేన్ ఎం-45ను లీటరు నీటికి 2–3 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలి.
- **లెమన్‌గ్రాస్:** నాటిన 90 రోజుల తర్వాత మొదటి కోత తీసుకోవాలి. అనంతరం ప్రతి 75–90 రోజుల వ్యవధిలో ఆకులను కోయాలి. కోత సమయంలో మొక్కకు నేలపై 10–15 సెం.మీ. భాగం మిగిలేలా కోయాలి.
- **జెరానియం:** మొదటి సంవత్సరంలో నాటిన 7–8 నెలల తర్వాత ఒక కోత తీసుకోవాలి. ఆ తర్వాత ప్రతి సంవత్సరం 3–4 కోతలు తీసుకోవచ్చు. 6–12 కణుపులు ఉన్న లేత కొమ్మల చివరి భాగాలను కోసి, 2–3 గంటలు నీడలో వాడబెట్టి తరువాత డిస్టిలేషన్ చేయాలి.
- **పుదీనా:** కలుపు నియంత్రణ కోసం సింబార్ లేదా పెండిమెథలిన్‌ను హెక్టారుకు 1 కిలో చొప్పున మొలకెత్తిన తర్వాత పిచికారీ చేయాలి.
- **తులసి:** ఆకుల కోతను అవసరాన్ని బట్టి దశలవారీగా కొనసాగించవచ్చు. విత్తనాల ఉత్పత్తి కోసం మొక్కలు పూర్తిగా ఎండిన తర్వాత నేల మట్టానికి 15 సెం.మీ. ఎత్తులో కోయాలి. అనంతరం కోసిన మొక్కలను సిమెంట్ నేలపై కొట్టి విత్తనాలను వేరు చేసి సేకరించాలి.
- **ధనియాలు** - పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.

- **ఆయిల్ పామ్**
    - తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5 కిలోలు, మెగ్నీషియంసల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్ 240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
    - కొత్తగా నాటిన తోటలలో మొవ్వకుళ్లు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ ఈ తెగులు లక్షణాలు కనిపిస్తే, తోటలోని అన్నిచెట్ల మొవ్వభాగం తడిచేలా 300 మి.లీనీటిలో 3 గ్రాముల క్లోరోతాలోనిల్ (కవచ్) లేదా 1 గ్రాము కార్బెండజిమ్ (బావిస్టిన్) కు 2 గ్రాముల స్ట్రెప్టోమైసిన్సల్ఫేట్ (ప్లాంటామైసిన్) కలిపిన మిశ్రమంతో తడపాలి.

**పూలు**

- **చామంతి** - ముందస్తు రుతుపవనాలు లేదా తొలకరి జల్లుల వల్ల నీరు నిల్వ ఉండకుండా (నీటి ముంపును నివారించడానికి), నారుమడిలో 5–7 సెం.మీ. ఎత్తు పెరిగిన కొమ్మ కత్తిరింపులను ఎత్తైన బెడ్లపై నాటాలి. వేరు కుళ్లు లేదా ఇతర నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టడానికి, నాటడానికి ముందు మొక్కల వేర్లను ఒక లీటరు నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ (2.5 గ్రాములు) లేదా కార్బెండజిమ్ (1 గ్రాము) కలిపిన ద్రావణంలో ముంచి (శుద్ధి చేసి) ఆపై ప్రధాన పొలంలో నాటాలి.

- **బంతి** - ఎకరాకు సరిపోయే 400 గ్రా విత్తనంతో నారు పోసుకోవాలి. ముందస్తు రుతుపవన వర్షాల వల్ల నారు కుళ్లకుండా (నీరు నిల్వ ఉండకుండా) ఉండటానికి, 15-20 సెం.మీ. ఎత్తు గల ఎత్తైన మడులపై నారు పెంచాలి. నారుకుళ్లు లేదా వేరుకుళ్లు తెగులు ఆశించకుండా ఉండటానికి, విత్తనాలకు కిలోకు 4 గ్రాముల ట్రైకోడెర్మా విరిడె లేదా 2 గ్రాముల కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయాలి.